క్లుప్తంగా

ర్యాలీని జయప్రదం చేయాలి

బీబీనగర్: బునాదిగాని, ధర్మారం కాల్వను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10, 11తేదీల్లో అడ్డగూడూరు మండలం నుంచి భువనగిరి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గాడి శ్రీనివాస్, భిక్షపతి, దేవేందర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణగిరిలో గిరి ప్రదక్షిణ

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో స్వాతి నక్షత్రం సందర్భంగా స్వయంభు శ్రీ సుదర్శన పూర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాసకులు బత్తిని రాములు, ఆలయ పూజారి జోషి పవన్ కుమార్ శర్మ, కుమార్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, వెంకట్ గౌడ్, సత్యనారాయణ, ఇంద్రారెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని హుస్నాబాద్ పరిధిలో గల ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలో హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీలో శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యుడు మాతయ్య, బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య, అప్పల రాములు, సహాయ కార్యదర్శిగా పల్లెపాటి జయమ్మ, నరసింహ సంజీవ, బా లామణి, గంగ, పద్మ, సత్యమ్మ పాల్గొన్నారు.

ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యూటీఎఫ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆంజనేయులు, రమేష్, కృష్ణ, నర్సింహ, వేణు, పాండు, హైమావతి, కవిత, గీత పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ఆలేరురూరల్: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన ఆలేరు పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా పెంబర్తి గ్రామానికి చెందిన జమ్మి కృష్ణ(48) ఆలేరు పట్టణంలో హమాలీగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి పని ముగించుకొని కాళ్లకృత్యాలు తీర్చుకునేందుకు ఆలేరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఓ దుకాణం వద్ద గల నల్లా వద్దకు వెళ్లి కాళ్లకృత్యాలు తీర్చుకుంటుండగా పైన ఉన్న ఇనుప పైపునకు విద్యుత్ వైరు తాకి ఉండడంతో నల్లాకు విద్యుత్ పాసై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రజినీకర్ తెలిపారు.

విద్యుదాఘాతంతో రెండు గేదెలు, దూడ మృతి

భువనగిరి రూరల్: భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు, ఒక దూడ శనివారం మృతిచెందాయి. బొల్లెపల్లి గ్రామానికి చెందిన రైతు ఆకుల మల్లారెడ్డి శనివారం తన గేదెలను మేత కోసం గ్రామ శివారులోకి తీసుకెళ్తుండగా.. అప్పటికే తెగిపడిన విద్యుత్ తీగలకు గేదెలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతిచెందాయి.

కుక్కల దాడిలో పలువురికి గాయాలు

వలిగొండ: మండలంలోని గొల్లెపల్లి గ్రామంలో ఆదివారం కుక్కల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. పిట్టల మనీష్, భీమగోని చంద్రమ్మ, లక్ష్మమ్మ, యాదమ్మపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

బెల్ట్ షాపులపై దాడులు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని తుప్రాన్‌పేట గ్రామంలోని బెల్ట్‌షాపులపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. గ్రామంలోని బక్కతట్ల జంగయ్య ఇంట్లో నిల్వ ఉన్న 7లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

చౌటుప్పల్ రూరల్: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని అభయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకు బాల చంద్రస్వామి అన్నారు. మండలంలోని పంతంగి గ్రామంలో 40మంది మహిళలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 39మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ మంగ, లావణ్య,గ్రామ మాజీ వార్డు కాకి సుందర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మట్ట బాల్‌రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మారగోని మదుసూదన్ గౌడ్, డైరెక్టర్లుగా తునికి ముత్యాలు గౌడ్, మట్ట జంగయ్య గౌడ్, వంగాల రమేష్ గౌడ్, బత్తిని వెంకటేశం గౌడ్, నర్సింహ గౌడ్, అతికం బాలరాజు గౌడ్‌లను ఎన్నుకున్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసి గణనాథుడికి పూజలు నిర్వహించారు. మండపాలను విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. వివిధ రూపాల్లో కొలువు దీరిన గణపయ్యకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : పూజలు చేస్తున్న శ్రీరామ భక్త భజన మండలి సభ్యులు


యాదగిరిగుట్ట : పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


భువనగిరి : శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం


బాల్ వినాయక యూత్ ఆధ్వర్యంలో ..


యాదాద్రి కొండపైన శివాలయంలో నెలకొల్పిన గణపతి వద్ద పూజలు చేస్తున్న ఆలయ ఈఓ


భువనగిరి : ఆర్బీనగర్‌లో పూజలు చేస్తున్న యువతులు


చౌటుప్పల్: పూజలు చేస్తున్న భక్తులు


బొమ్మలరామారం : చీకటిమామిడిలో..



భువనగిరి : మీనానగర్‌లో వీరశివాజీ యూత్ ఆధ్వర్యంలో..


చౌటుప్పల్ రూరల్ : దండు మల్కాపురంలో..


సంస్థాన్ నారాయణపురం : గుజ్జ గ్రామంలో..


భువనగిరి రూరల్ : అనాజీపురంలో..



యాదగిరిగుట్ట రూరల్: మహబూబ్‌పేటలో పూజలు చేస్తున్న మహిళలు


రాం తడాక్ భక్త భజన మండలి ఆధ్వర్యంలో..


భూదాన్‌పోచంపల్లి : నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో..


ఆత్మకూరు(ఎం) : శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో..


రామన్నపేట : సిరిపురం దేవీనగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు


కిసాన్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మోటకొండూర్ : ఆరెగూడెంలో ..


రామన్నపేట : నీర్నెములలో..


రాజాపేటలో..


రామన్నపేట : బోగారంలో..

రాజకీయాలకే వన్నెతెచ్చిన గొప్ప వ్యక్తి నారాయణరెడ్డి

భువనగిరి రూరల్ : దేశ రాజకీయాలకు వన్నె తెచ్చిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కొనియాడారు. ఆదివారం రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలోని అయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోద శ్రీరాములు మాట్లాడుతూ.. నిజం రాచరిక పాలనకు వ్యతిరేకంగా, భూమి కోసం, భుక్తి కోసం సాగిన పోరాటంలో రావి నారాయణరెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. 1952లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నెహ్రూకంటే అధిక మెజార్టీ సాధించారని పేర్కొన్నారు. రావి నారాయణరెడ్డి పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, పాలిపాక యాదయ్య, వస్తువుల అభిలాష్, దాసరి లక్ష్మయ్య, కాశపాక దయాకర్ నాయకులు మరిపెల్లి రాములు, చితల పెంటయ్య, ఉడుత రాఘవులు, కోట శంకర్, బద్దం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


భువనగిరిరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు

రావి నారాయణరెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలి

రామన్నపేట : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఐ మండలకార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు. ఆదివారం రామన్నపేటలో రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతం, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి క్రిష్ణ, యాదగిరి, బంగారుబాబు, సీహెచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి వర్ధంతిని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రామలింగం, వెంకటేశ్, నర్సింహ, సుధాకర్, అంజయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

మోత్కూరు : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఎస్ఐ నాగరాజు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డిలు అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 350 మట్టి వినాయక విగ్రహాలను స్థానిక అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, శ్రీకాంత్ చౌరస్తాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు శాఖ అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షులు ముప్ప వెంకట్‌రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, జిల్లా డైరెక్టర్‌లు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్ చారి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ్మా, బాలెంల మధు, చేపూరి అనిల్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో..

మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994–95 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నాగరాజు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కొరివి కృష్ణ, ముదిరాజ్ సేవా సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బుంగపట్ల యాకయ్య, పూర్వ విద్యార్థులు గుండు ఆంజనేయులు, నిలిగొండ రమేష్, మరాటి నర్సింహ్మా, కల్వల శోభన్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మన్నె బీమయ్య, దాసరి సోమయ్య , చేపూరి నవీన్, మనోహరాచారి, నీల యాకయ్య, నల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జోగు రవీందర్ మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి దేవాలయ అధ్యక్షుడు కడవేరు వెంకటేశం, భారత వాసుదేవ్, కార్యదర్శి వేముల నరేశ్, బాలరాజు, మహేశ్వరం ప్రసాద్, కొయ్యడ లింగస్వామి, పద్మరుషి, దయాకర్, డుండు శ్రీధర్, బిజ్జ బాలకృష్ణ, గంజి నర్సింహ, బోగ విజయ్‌కుమార్, సీత కృష్ణ, కరుణాకర్, యాదగిరి, మిర్యాల వెంకటేశం పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న అభినవ యూత్ సభ్యులు


మోత్కూరు : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ నాగరాజు

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు సన్మానం

భువనగిరిటౌన్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన బొమ్మా మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

యాదగిరిగుట్ట: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా తెలంగాణ మహిళా కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి సన్మానించారు.

ఆలేరురూరల్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.

మోత్కూరు : పీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహేష్‌కుమార్ గౌడ్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


యాదగిరిగుట్ట : మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


భువనగిరి టౌన్: సన్మానిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


మోత్కూరు : పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్


పుష్పగుచ్ఛం అందజేస్తున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1987 – 88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరాంకుశం కృష్ణ స్వామి, బల్లెపు సత్తయ్య, పూర్వ విద్యార్థులు బోళ్ల శ్రీనివాస్, మోర జంగారెడ్డి, అచ్చయ్య, జూకంటి వెంకటేష్, కాసుల మధుసూదన్, జ్యోతి, మమత, స్వరూప, ఇందిరా, శోభారాణి, రజియా తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా చెట్ల నరికివేత

రామన్నపేట: రామన్నపేట–సిరిపురం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ రోడ్డు వెంట గల చెట్లను నరికివేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ నెల 6వ తేదీన కలప వ్యాపారులు ఫారెస్ట్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల అనుమతులు లేకుండా సుమారు పదికి పైగా చెట్లను నరికివేశారు. స్థానిక యువకులు తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు సమాచారం అందించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని కలపను లారీలో లోడ్ చేయించి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని మల్లెపల్లికి గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది పల్లెర్ల మారయ్య, పడిగం సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కొండూరు భాస్కర్ సహకారంతో బాధిత కుటుంబాలకు ఆదివారం రూ. 5ల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

ఘనంగా కాటమయ్య పండుగ

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో గౌడ కులస్తులు ఆదివారం కంఠ మహేశ్వరస్వామి (కాటమయ్య) బోనాల వేడుకలను కనులపండువగా జరుపుకున్నారు. పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి కంఠమహేశ్వరస్వామి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బత్తుల శంకరయ్య, కృష్ణ గౌడ్, పులిపలుపుల వీరస్వామి, వెంకయ్య, బత్తుల మల్లేశం, కలిమెర వెంకటేష్, బత్తిని మహేష్, కోయగూరి సత్తయ్య, బద్దం రమేష్, బత్తిని మల్లయ్య, తొల్పునూరి వెంకటేష్, బత్తిని వెంకటేశం పాల్గొన్నారు.


బోనాలు తీసుకుని వెళ్తున్న మహిళలు

వరద బాధితులకు చేయూత

యాదగిరిగుట్ట: ఇటీవల కురిసిన వర్షాలతో సర్వం కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు యాదాద్రి దేవస్థానం వర్తక సంఘం, కల్యాణ కట్ట నాయీ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో రూ.2లక్షల చెక్కును ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపులో భాగంగా బాధితులను ఆదుకునేందుకు తమ వంతుగా సాయం చేసినట్లు ఆ సంఘాల నాయకులు తెలిపారు.

మోత్కూరు : వర్ష బీభత్సంతో అతలాకుతలమైన ఖమ్మం జిల్లా వరద బాధితులకు మోత్కూరుకు చెందిన పైళ్ల సోమిరెడ్డి, ఎగమాటి రాంరెడ్డి, ఎదుళ్ల సుధీర్‌రెడ్డి, బిట్ల బాలు, ఎడమ నర్సిరెడ్డి చేయూతనందించారు. ఆదివారం వరద బాధిత కుటుంబాలకు అక్కడ భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయించారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన మాతృదేవోభవ–పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కురుమేటి నవీన్, సభ్యులు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఖమ్మం జిల్లా మున్నేరు వాగు వరద బాధితులకు ఆదివారం మండలంలోని రాఘవాపురం కురుమ సంఘం అండగా నిలిచింది. గ్రామ మాజీ సర్పంచ్ దొండ పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను బాధిత కుటుంబాలకు ఆదివారం అందజేశారు.

జిట్టా కుటుంబానికి పరామర్శ

భువనగిరి : అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు,మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, పార్టీ మండల, పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యానాల లింగారెడ్డికి నివాళి

రామన్నపేట : తెలంగాణ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ మండల కేంద్రంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి అశోక్‌కుమార్, బొడ్డుపల్లి లింగయ్య, ఎండీ ఇమామ్, నక్క శంకరయ్య, గంగాపురం యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాస శ్రీనివాస్‌కు సన్మానం

గుండాల : తహసీల్దార్‌గా పదోన్నతి పొందిన మండల కేంద్రానికి చెందిన దాస శ్రీనివాస్‌ను ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇమ్మడి దశరథ గుప్తా, ఎం.డీ.షర్ఫొద్దీన్, వంగూరి మల్లయ్య, నరేష్, అయిలయ్య, పరశురాములు, బి.నాగరాజు, మల్లేష్, రమేష్, లింగయ్య, శ్రీనివాస్, సతీష్, గణేష్, సుధాకర్, బాలలింగం, చందు పాల్గొన్నారు.